తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
2 అక్టోబర్ 2025
























## అల్వాల్‌లో దుర్గామాత ను దర్శించుకున్న ఏసీపీ బాలగంగాధర్‌రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 1 (జనంసాక్షి):**నవరాత్రి ఉత్సవాల సందడితో అల్వాల్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. సురేష్ ఎలక్ట్రికల్ ఆధ్వర్యంలో అల్వాల్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని బుధవారం పెట్ బషీరాబాద్ ఏసీపీ బాలగంగాధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అల్వాల్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దేవతను దర్శించిన అనంతరం ఏసీపీ మాట్లాడుతూ "ప్రజలందరూ శాంతి, ఐశ్వర్యాలతో జీవించాలని దుర్గామాతను ప్రార్థించాను. ఈ పండుగలు సామాజిక సౌభ్రాత్రాన్ని పెంపొందించడమే కాకుండా, సాంప్రదాయ విలువలను యువతరానికి పరిచయం చేస్తున్నాయి" అన్నారు. తరువాత మండప నిర్వా హకుడు సురేష్ ఏసీపీకి శాలువాతో సత్కారం చేసి, రమాదేవి తీర్థప్రసాదాలు అందజేశారు.

## డీసీఎంకి అంటుకున్న కరెంట్ వైర్లు చెలరేగిన మంటలు

**ఉప్పల్ అక్టోబర్ 01( జనం సాక్షి):**ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ లోని స్ఫూర్తి కళాశాల సమీపంలో, మద్యంతో లోడ్ అయిన డీసీఎం వాహనం విద్యుత్ తీగలకు తగిలి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కొన్ని మద్యం బాటిళ్లు దగ్ధమయ్యాయి. విద్యుత్ తీగలు కిందికి ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేసారు.

## భక్తిశ్రద్ధలతో బతుకమ్మ అడిన మహిళలు



**తాండూరు అక్టోబర్ 1(జనంసాక్షి)**పట్టణంలో ని23వ వార్డు వాల్మీకి నగర్ లో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ముందు ఆలయ కమిటీ మహిళా మండలి మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. వివిధ పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మహిళలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు అన్నారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నట్లు వెల్లడించారు. అనంతరం పట్టణ సమీపంలోని కాగ్న నదిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అంతారం లలిత, మరియు మహేశ్వరి,శెట్టి జ్యోతి,గాజుల రాధమ్మ,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు మీడియా, ప్రజల సహకారంతో అవసరం.. కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి



**కాప్రా, అక్టోబర్ 1 (జనం సాక్షి ) :** సమాజంలో నేర నియంత్రణకు ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించడానికి మీడియా మద్దతుతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ యాస వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో, కుషాయిగూడ ఎస్హెచ్ఓ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో హింసను రూపుమాపడానికి లేరా నియంత్రణకు మీడియాతో పాటు ప్రజలు కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమన్నారు. ముఖ్యంగా దసరాకు ఊర్లకు వెళ్లేవాళ్లు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో విలువైన వస్తువులను ఉంచకుండా జాగ్రత్తలు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ భాస్కర్ రెడ్డితో పాటు డిటెక్ట్ ఇన్స్పెక్టర్ క్రైమ్ వెంకటేశ్వర్లు , లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి,సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, శ్రీనివాస్, సాయిలు, సతీష్ విజయ్ లతోపాటు పాత్రికేయులు పాదిమూలం శ్రీనివాస్, గుంటూర్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**కాప్రా, అక్టోబర్ 1 (జనం సాక్షి ) :** దసరా పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారికి పది రోజులు పాటు ప్రత్యేక పూజలు చేస్తూ, సాయంత్రం పూట పూజ అనంతరం భక్తులకు అల్పాహారమును ఏర్పాటు చేస్తూ, ఎంతో అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో 11 వ సంవత్సరం దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని ఇందిరానగర్, ద్వారకాపురి, మీనాక్షి నగర్, ఎంఆర్ఆర్ కాలనీ, లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, మధుర నగర్ కాలనీ లు సంయుక్తంగా జై దుర్గ భవాని యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సహకారంతో, ఆర్గనైజర్ శాఖత్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు రాత్రి వరకు అమ్మవారిని కొలిచి, సద్దుల బతుకమ్మ కార్యక్రమమును ఓ వేడుకగా నిర్వహించారు. మంగళవారం రాత్రి ఉత్సాహపరితంగా సాంస్కృతిక, భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ విజయకుమార్ మాట్లాడుతూ యువతి, యువకులు ఎంత ఉత్సాహంగా భవాని దీక్ష మాల ధారణ చేసి, నియమ నిష్టలతో ప్రతిరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత చెడువ్యసాలకు బానిసలు కాకుండా, ఆధ్యాత్మిక చింతనతో అమ్మవారి సన్నిధిలో పూజలు జరపటం ఆనందించదగ్గ విషయమన్నారు. గత 11 సంవత్సరాలుగా చుట్టుపక్కల ఆరు కాలనీల పెద్దలు, ప్రజలు జై దుర్గ భవాని యూత్ అసోసియేషన్ కు సహకారంతో దేవి నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం లక్కీ డ్రా ప్రైజ్ లో స్కూటీ, మొబైల్ లను పెట్టడం జరిగిందని, దసరా పండుగ రోజు డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగలుగా దసరా, బతుకమ్మ లను జరుపుకుంటామని, చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలను జరుపుకుంటారని, రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలనుగన్న అమ్మ దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఎస్ రాహుల్, యశ్వంత్, నాగేందర్, ఎస్ అరుణ్, కిషోర్, బాల, కే ప్రసాద్, లింగం నాయక్, సంజయ్, దినేష్, భవాని దీక్ష మాలదారులు, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 నేత్రాలతో సమానం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, అక్టోబర్ 01(జనం సాక్షి)హయత్ నగర్ డివిజన్ అయ్యప్ప కాలనీ లోని ఎల్ బి బి హోమ్స్ అపార్ట్మెంట్స్ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ, దొంగతనాలు అరికట్టడానికి, ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ ఘటనలకు జరగకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని వారు అన్నారు. వ్యక్తుల కదలికను పరిశీలించడానికి, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వందమంది తో సమానమని, నిరంతరం నిఘా నీడలో ఉండి వంద మంది సిబ్బంది చేసే పని ఒక సీసీ కెమెరా చేస్తుందని వారు పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ఎల్ బి బి హోమ్స్ అపార్ట్మెంట్స్ వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎల్ బి బి హోమ్స్ అపార్ట్మెంట్స్ కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, గుడాల సంతోష్, రాజేశ్వర్,చెందికేశ్వర్, శివ రామ్, ప్రశాంత్, శ్రీనివాస్, వెంకటేష్, అయ్యప్ప, కేశవులు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సుభద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బందికి సన్మానం

**హయత్ నగర్, అక్టోబర్ 01 (జనం సాక్షి)**విజయదశమి సంద ర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని సుభద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శానిటేషన్, విద్యుత్, వివిధ శాఖల సిబ్బంది సన్మాన కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వా మి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.





## అల్వాల్‌లో దుర్గామాత మండపాన్ని దర్శించుకున్న ఏసీపీ బాలగంగారెడ్డి

**అల్వాల్, అక్టోబర్ 1 :**నవరాత్రి ఉత్సవాల సందడితో అల్వాల్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. సురేష్ ఎలక్ట్రికల్ ఆధ్వర్యంలో అల్వాల్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని బుధవారం పెట్ బషీరాబాద్ ఏసీపీ బాలగంగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అల్వాల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దేవతను దర్శించుకున్న అనంతరం ఏసీపీ మాట్లాడుతూ%ూ% "ప్రజలంతా శాంతి, ఐశ్వర్యాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించాను. ఈ పండుగలు సామాజిక సౌభ్రాత్రాన్ని పెంపొందించడంతో పాటు సాంప్రదాయ విలువలను యువతరానికి పరిచయం చేస్తున్నాయి" అన్నారు. అనంతరం మండప నిర్వాహకులు సురేష్ ఏసీపీ ని శాలువతో సత్కరించారు, రమాదేవి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1 (జనం సాక్షి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని రింగుబస్తీ, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారి ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రత్యేకంగా పేర్కొన్నారు. అమ్మవారి నిమజ్జన సందర్భంగా పలు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనక్యా పరమేశ్వరి ఆలయ కమిటీ గుప్తా, కాచం కైలాసం గుప్తా, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**శామీర్ పేట( జనంసాక్షి) :** యువకుడు మృతి చెందగా మరొకరి గాయాలైన సంఘటన బుధవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూడుచింతలపల్లి మండలం, అద్రాస్ పల్లి గ్రామంకి చెందిన దొండ తనుష్ (19) విద్యార్థి, అతని మిత్రుడు బి. సాయి దీపక్ లు ఇద్దరు కలిసి బుధవారం ఉదయం డీజిల్ కోసం సాయి దీపక్ కు చెందిన ఏపీ 29 ఏవి 2291 నెంబర్ కారులో మూడుచింతలపల్లి కి వెళ్లారు. కారులో డీజిల్ నింపుకొని తిరిగి అద్రాస్ పల్లి గ్రామం కు వస్తుండగా మార్గమధ్యంలోని లింగా పూర్ తండా సమీపంలోకి రాగా నే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న తనుష్ తల, కాళ్ళు, శరీరంలోని ఇతర భాగాలపై తీవ్ర రక్త గాయాలు కాగా, మిత్రుడు సాయి దీపక్ భుజం, ముఖం ఇతర శరీర భాగాలపై రక్త గాయాలు అయ్యాయి. వెంటనే కీసరలోని ఓ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి తనుష్ మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన సాయి దీపక్‌ను చికిత్స కోసం అల్వాల్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ముగ్గురు యువకులు దుర్మరణం



**మహేశ్వరం, అక్టోబర్ 1(జనం సాక్షి):** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హర్షగూడ గ్రామ సమీపంలో బుధవారం రాత్రి 7 గంటల సమయంలో చోటు చేసుకుంది.పహాడీ షరీఫ్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని హర్షగూడ గ్రామానికి చెందిన ఇస్లావత్ మోహన్ (20), బాలనగర్ కు చెందిన కేతావత్ సిద్దు (17), హనుమాన్ నగర్ కు చెందిన కొండా అరుణ్ (24) అక్కడికక్కడే మృతి చెందారు. ఇస్లవాత్ మోహన్,రామావత్ సిద్దు, ఇస్లావత్ సింహాద్రి యునికార్న్ బైక్(టిఎస్ 07 జేఏ9052) పైన హర్షగూడ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న పల్సర్ బైక్ డీ కొట్టింది. అరుణ్,ఇస్లావత్ మోహన్,రామావత్ సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు.ఇస్లావత్ సింహాద్రి కి తీవ్ర గాయాలైయ్యాయి.మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అమ్మవార్లను దర్శించుకున్న మాజీ సర్పంచ్



**ఘట్కేసర్ ,అక్టోబర్,01 (జనం సాక్షి) :** దేవీ శరణ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘట్కేసర్ పట్టణంలోని గోల్డెన్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అమ్మవార్లను దర్శించుకున్న మాజీ సర్పంచ్ జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపకుడు అబ్బసాని యాదగిరి యాదవ్ ని గోల్డెన్ యూత్ సభ్యులు శాలువాతో సంస్కరించి,అమ్మవారి తీర్థ ప్రసాద్ అందజేయడం జరిగింది.

## రాష్ట్ర ప్రజలకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మల్లారెడ్డి



**ఘట్కేసర్ ,అక్టోబర్,01 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రజలందరి కి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి. అడ్డంకులను అధిగమించే శక్తి, ధర్మ మార్గాన్ని అనుసరించే సంకల్పం, ధైర్యం, బలం ,ఆ అమ్మలగన్న అమ్మ ఇవ్వాలని, అమ్మవారి కరుణ ఎల్లకాలం అందరిపై ఉండాలని కోరుకుంటూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి. ఆ దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఇంటా అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## చౌదర్‌పల్లి గ్రామంలో ఆర్టీసీ బస్సుకు ఆయుధ పూజ

### నిత్యం బస్సులో ప్రయాణించే వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలి

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి

### గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాసామోని చంద్రయ్య



**తలకొండపల్లి అక్టోబర్ 01(జనంసాక్షి):** విజయదశమి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఊరికి నిత్యం వచ్చే ఆర్టీసీ బస్సు,ను సుందరంగా అలంకరించి గ్రామ పెద్దలు ఆయుధ పూజ చేశారు.ఆయుధ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి,చంద్రయ్య,లు హాజరై వాహనానికి పూజలు చేశారు.అనంతరం ఆర్టిసి బస్సు డ్రైవర్ రవీందర్,కండక్టర్ మల్లేష్,లను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ ఆర్టీసీ సంస్థ ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిందని,ప్రజలందరికీ ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం ఉంటుందని తెలిపారు.బస్సు డ్రైవర్ వాహనాన్ని కేవలం యంత్రంలా కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యంగా భావించాలన్నారు.నిత్యం బస్సులో ప్రయాణించే వారిని సురక్షితంగా గమ్యానికి బాధ్యతగా చేర్చాలని కోరారు.బస్సు అనేది కేవలం రాకపోకల సౌకర్యం మాత్రమే కాదని,మన ఊరి కలలను,మన ఆశలను,మన సంబంధాలను కలిపే పవిత్ర బంధం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ డైరెక్టర్ భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాల మైసయ్య,మాజీ ఎంపిటిసి మాడుగుల పెంటమ్మ రామస్వామి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రవి కిరణ్ రెడ్డి,మల్లేష్,శ్రీను,ప్రసాద్ గౌడ్,శ్రీరామ్ రెడ్డి,ఆంజనేయులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### మండల వ్యాప్తంగా అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు



**తలకొండపల్లి అక్టోబర్ 01(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు,చౌదర్ పల్లి,చుక్కాపూర్,ఆయా గ్రామాల్లో బతకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత 9 రోజులుగా తీరక్క పూలతో బతకమ్మలను పేర్చి సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆట పాటలు ఆడారు.అనంతరం బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.తొమ్మిది రోజులపాటు మహిళలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా సాగిన బతుకమ్మ వేడుకలు బుధవారం సాయంత్రం ముగిశాయి.కాగా గురువారం దసరా ఉత్సవాలు ఉండడంతో గ్రామాల్లో పండుగ శోభను సంతరించుకుంది.బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ముందస్తుగా ఏర్పాట్లు చేశారు.అయినప్పటికీ గతంలో ఉన్న మాదిరిగా లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.నామమాత్రంగా పనులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు.గ్రామాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛందంగా వీధి దీపాలు వేసుకొని పరిస్థితి ఏర్పడింది,చెరువులు నిండుగా ఉండడంతో బతుకమ్మ ఘాట్ల వద్ద మహిళలు హారతులు ఇచ్చి బతుకమ్మను నిమజ్జనం చేశారు.మండలంలోని వెల్జాల్,ఖానాపూర్,గ్రామాలలో దసరా పండుగ మరుసటి రోజు బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు.మండల వ్యాప్తంగా బతకమ్మ సంబరాలు అంబరానంటాయి.

# రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ దసరా శుభాకాంక్షలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. పురాణ కాలం నుంచి చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను మనమంతా జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణలో ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకునేందుకు తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్01 :** తెలంగాణ సాంస్కృతికి నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ సంబరాలు బుధవారం సద్దుల బతుకమ్మతో ముగిసాయి. అమ్మడాపూర్ల మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల బొడ్రాయి గల్లీలో ఏర్పాటుచేసిన దుర్గ మాత మండపం వద్ద బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పూజించారు. ప్రపంచంలో పువ్వులతో పూజ చేసే పండుగలు ఎన్నో ఉన్నప్పటికీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ ఎంతో విశిష్టమైందని మహిళలు పేర్కొన్నారు. చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజు మున్సిపల్, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో డీజే చప్పుడుల మధ్య మహిళలు యువతులు ఉత్సాహంగా బతుకమ్మ కోలాటాలు ఆడారు. అనంతరం చెరువులో బతుకమ్మలను వదిలేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు, పెద్దలు, చిన్నలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1 జనంసాక్షి :** నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ వివేకానంద జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామము లోగల మూడు గుళ్ళు, భూమి రెడ్డి కాలనీ లో నిర్వాహకులు ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే దసరా నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, గోపాల్ స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు కుంట వేణు, బలరాం, మహిళా నాయకులు అరుణ రెడ్డి, నాయకులు నార్ల కంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి పల్లకి సేవ



**తాండూరు అక్టోబర్ 1(జనంసాక్షి) :** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నందు అమ్మవారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం భక్తి సిద్దులతో నిర్వహించారు. షిరిడి సాయి భజన మరియు అయ్యప్ప స్వామి భజన మండలి సభ్యులు భక్తి గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ వాల్మీకి నగర్ తాండూర్. ధర్మిది రవిశంకర్. పూజారి పాండు. శెట్టి శరణం. సంగ్రామ్ మానే. సతీష్ ఆలయ కమిటీ మహిళా మండలి సభ్యులు. చంద్రకళ.జ్యోతి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మహా మహి నాగ కాళీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్





**తలకొండపల్లి అక్టోబర్ 01(జనంసాక్షి):** అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం మండల కేంద్రానికి సమీపంలోని గుట్టపై వెలసిన శ్రీ మహా మాహి నాగ కాళీ దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమానికి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్థానిక నేతలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు,సిరిసంపదలతో ప్రతి రైతు సంతోషంగా జీవించేలా కాళీమాత అమ్మవారు చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచులు లలిత జోతయ్య, లక్ష్మణ్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్, పూజారి శ్రీకాంత్,బారస నాయకులు నూకం వెంకటయ్య, శివకుమార్, కోటీశ్వర్, పాండు, డాక్టర్ రవి నాయక్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# అకుంఠిత దీక్షతో అక్షర విజయం

### మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని

### ఆత్మకూర్ గ్రామానికి గర్వకారణం

### యాతాకుల కుటుంబానికి మరో విజయతాండవం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ రాంనగర్ నివాసి, ఆత్మకూర్ గ్రామానికి చెందిన యాతాకుల కుటుంబపు ముద్దుబిడ్డ అక్షర మరో గొప్ప విజయాన్ని నమోదు చేసింది. పట్టుదలతో కృషి చేస్తూ, మెడికల్ ప్రవేశ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి, రెండో దశ కౌన్సెలింగ్‌లో మల్లారెడ్డి మెడికల్ కాలేజీ (సిఎంఆర్ఎం)లో ఎంబిబిఎస్ సీటు సంపాదించింది.యాతాకుల మంగమ్మ మనుమరాలు–చిన్నప్పటి నుంచే ప్రతిభ, యాతాకుల మంగమ్మ చిన్నకొడుకు అశోక్–ఉపేంద్రల కుమార్తె అక్షర, విద్యాభ్యాసంలో చిన్నప్పటి నుంచే ప్రతిభను ప్రదర్శించింది. కష్టపడి చదువుతూ నీట్ పరీక్షలో 360 మార్కులు, 2,92,382 ర్యాంక్ సాధించి వైద్యవిద్యలో అడుగుపెట్టే అవకాశం సొంతం చేసుకుంది.అక్షర విజయంతో ఆత్మకూర్ గ్రామానికి మరో మెడికల్ సీటు రావడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "అక్షర కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి మూలం" అని అభిప్రాయపడ్డారు.డాక్టరై సమాజానికి సేవ చేయాలన్న అక్షర సంకల్పం.అక్షర మాట్లాడుతూ "నేను సాధించిన ఈ మెడికల్ సీటు వ్యక్తిగత విజయమే కాదు, నా కుటుంబం, నా గ్రామం, నా సమాజం కోసం సాధించిన విజయమని భావిస్తున్నాను. మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు, గ్రామానికి సేవ చేయడం నా లక్ష్యం" అని తెలిపింది. కుటుంబ సభ్యుల ఆనందం, ప్రజల ఆశీర్వాదాలు, అక్షర సాధనతో యాతాకుల కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. కుటుంబసభ్యులు ఆమె మరింత ఎత్తులకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఆమె విజయాన్ని ఘనంగా స్వాగతిస్తూ, భవిష్యత్తులో డాక్టరుగా వెలుగొందాలని ఆశీర్వదించారు.

## శ్రీ గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**శామీర్ పేట( జనంసాక్షి) :** శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో అమ్మవారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. శామీర్ పేట మండలం తూంకుంట పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ వ్యవ స్థాపకులు శిష్య పరివ్రాజక, వాక్ బ్రహ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి ఉపాసకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారిని బుధవారం శ్రీ గాయత్రి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# మూతబడ్డ కల్లు దుకాణాలు

### 10 నుండి 15 రూపాయలు పెంపుదల

### కల్లు దుకాణాల బంధుతో రకరకాల ఆరోగ్య మార్పులు

### ఎలాగైనా తాగుతారులే అనే ధీమనా...? అంటున్న కల్లు ప్రియులు



**కోట్ పల్లి అక్టోబర్ 01(జనంసాక్షి):** కోట్ పల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కళ్ళు దుకాణాలు బుధవారం రోజున బంధు చేశారు కారణం 10 రూపాయలు ఉన్న సీసా 15 రూపాయలకు పెంచడంతో కళ్ళు ప్రియులు అందరూ ధర్నాకు దిగారు ఎక్కడ సీసాలు పగులగొడుతారో అని దుకాణదారులు దుకాణాలు బంద్ పెట్టారు దీంతో బుధవారం రోజున తాండూరు కల్లు డిపో నుండి కల్లు సప్లై అయ్యే దుకాణాలన్ని బంద్ అయ్యాయి తాండూరు కళ్ళు డిపో యాజమాన్యం దుమ్మెత్తిపోస్తున్నారు, ప్రజలందరికీ కల్లును అలవాటు చేసి ఇప్పుడు ఇష్టమొచ్చినట్లు కళ్ళు రెట్లు పెంచి తాగితే తాగండి లేకుంటే లేదు అన్నట్లు ఉండడం ఎంతవరకు సమంజసం ఎలాగైనా వాళ్ళ శరీరంలోకి కళ్ళునంతటిని పంపి పూర్తి స్థాయిలో బానిసలను చేసాము తాగకపోతే వాళ్ళకే ప్రమాదం వారి ఆరోగ్య పరిస్థితుల్లో రకరకాల మార్పులు వస్తాయి ఎంతటి ధర్నాకు దిగినా తిరిగి వాళ్లే దారిలోకి వస్తారులే అన్నట్లు ప్రవర్తించడం సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమడడమే అంటూ కల్లు ప్రియులు తాండూరు కళ్ళు డిపో యాజమాన్యంపై మండిపడుతున్నారు. మరి ఈ విషయమై యాజమాన్యం దిగి వస్తుందా లేదంటే మధ్యలో రాయభారం నడిపే కొందరు దళారుల చేతులు మూతులు తడిపి జేబుల్లో డబ్బులు పెట్టీ తమ దందాను ఇష్టారాజ్యంగా నడిపిస్తుంది వేచి చూడాలని ప్రజలు పలు చోట్లా చర్చించుకుంటున్నారు.

# ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

### ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు

**వాషింగ్టన్,సెప్టెంబర్30 :** ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్-ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్‌ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఎ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలీడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఎ-1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్‌ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

**హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు**

హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.

హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది.

# కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్దిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు.

1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.

భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్దంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

## నా ఓటు నాకు వేసుకోకుండా చేసిండు..



**జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి) :** నా ఓటు నాకు వేసుకోకుండా చేశాడు ఓ ప్రబుద్ధుడు గ్రామ కార్యదర్శి అని మోతిలాల్ నాయక్ మండిపడ్డారు. ఓటర్ లిస్ట్ తొలి జాబితా ప్రచురణా కంటే ముందు గ్రామ కార్యదర్శి కి నా ఓటు రెండో వార్డ్ నుండి మూడో వార్డ్ లోకి మార్చమని దరఖాస్తు ఇచ్చాను ఐతే కార్యదర్శి చేయకుండా ఇపుడు అదే రెండో వార్డులో నా ఓటు నమోదు చేసారు. కార్యదర్శి గ్రామంలో ఉన్న ఇతర నాయకులతో కుమకై ఇడిచేసారని ఆరోపించాడు వారు చేపినట్లుగా నాపైన కుట్రపూర్వకంగా రెండొవర్డులోనే ఓటు నమోదు చేసారని పేర్కొన్నారు. ఇపుడు నేను బరిలో నిలవాలిసివచ్చింది నాఓటు నేను వేసుకోకుండా వేరే వేక్తికి వేయాలిసివచ్చింది. ఇదంతా ఒక కుట్రతో జరిగిందని మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు.

## నవ రాత్రులు ఎంతో ప్రత్యేకం



**దోమ అక్టోబర్ 01 జనం సాక్షి :** నవ రాత్రులను గ్రామాల్లో ఎంతో భక్తి శ్రేద్దలతో జరుపుకుంటారు అని దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి అన్నారు.దోమ మండల కేంద్రం లోని దుర్గా మాత దగ్గర చాకలి శ్రీనివాస్ ఏర్పాటు చేయించిన అన్న దానం దగ్గర రాజిరెడ్డి భక్తులకు ప్రసాదం పంచారు.ఈ సందర్బంగా అన్న దానం మహా గొప్ప దానం అని దసరా సందర్బంగా దుర్గా మాత ప్రత్యేకతను చాటారు.ఈ కార్యక్రమంములో విగ్రహ ధాత ప్రశాంత్ నిర్వాహకులు పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే ప్రయత్నం

### గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్



**దోమ అక్టోబర్ 01 జనం సాక్షి :** లంబాడీలను షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇటీవల జరిగిన సభలో పైపతి అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా గోర్ బంజారా సమాజంలో కలకలం రేపాయి. గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్ మాట్లాడుతూ, "షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగింపు జరిగితే గోర్ బంజారా యువతకు విద్య, ఉద్యోగ, ఆర్థిక అవకాశాలపై తీవ్రమైన నష్టం కలుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై మౌనం పాటించడం ఆందోళన కలిగిస్తోంది" అని పేర్కొన్నారు. ఆయన చారిత్రక అంశాలను గుర్తు చేస్తూ చెప్పారు, "బ్రిటిష్ కాలంలోనే బంజారాలను ప్రత్యేక వర్గంగా గుర్తించారు. స్వాతంత్ర్యం తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో షెడ్యూల్ 5, షెడ్యూల్ 6 ద్వారా రక్షణ కల్పించారు. ముఖ్యంగా 1976లో వచ్చిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సవరణ చట్టం ద్వారా లంబాడీలు, బంజారాలను దక్షిణ భారత రాష్ట్రాల్లో అధికారికంగా షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు. ఈ జాబితా నుండి తొలగించే అధికారం ఎవరికీ లేదు" అని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కోయగుండు లంబాడి - బంజారా - గోర్ బంజారా వంటి సోదర జాతుల మధ్య విభేదాలు రగిలించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. "మన రిజర్వేషన్లపై కుట్ర జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో గోర్ బంజారా సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి" అని హెచ్చరిక జారీ చేశారు. యువతకు ప్రత్యేక పిలుపునిస్తూ వినోద్ జాదవ్ చెప్పారు. "రాష్ట్రవ్యాప్తంగా యువకులు మేలుకోవాలి. మన హక్కులను మనమే కాపాడుకోవాలి. పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అందరం ఐక్యతతో ముందడుగు వేయాలి. తండాల్లోని ప్రతి వాసికి జరుగుతున్న అన్యాయాన్ని యువతే తెలియజేయాలి. అవగాహన లేని వారికి అవగాహన కల్పించాలి. ఈ పోరాటం ఎందుకోసమో స్పష్టంగా వివరించి భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలి. లంబాడీల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి యువకుడు పనిచేయాలి.